తెలంగాణ ప్రభుత్వము
పశు సంవర్ధక శాఖ, నిజామాబాద్
జిల్లా పశు వైద్య మరియు పశు సంవర్ధక శాఖాధికారి కార్యాలయము
పత్రికా ప్రకటన

నెం.832/బి/2017, తేది.30.06.2017

పశు సంవర్ధక శాఖ, నిజామాబాద్ జిల్లాలో ఖాళీగా ఉన్న (11) పశు వైద్య సహాయకుల పోస్టుల ను కాంట్రాక్ట్ ప్రాతిపదికన భర్తీ చేయుటకు ప్రభుత్వం నిర్ణయించినందున, ఈ పోస్టులలో పని చేయుటకు అర్హత, ఆసక్తి కలిగిన రిటైర్డ్ పశు వైద్య సహాయకుల (Retd. LSA/JVO/VLO) నుండి ధరఖాస్తులను కోరడం జరుగుచున్నది.

నిబంధనలు :-

1) ధరఖాస్తుదారు పశు సంవర్ధక శాఖలో LSA/JVO/VLO క్యాడర్‌లలో పనిచేసి సర్వీసు నుండి పదవీ విరమణ చేసి ఉండవలెను.

2) గరిష్ట వయోపరిమితి (62) సంవత్సరములు కావున తేది.30.06.2017 నాటికి (62) సంవత్సరముల లోపు వయస్సు కలిగిన వారు మాత్రమే ధరఖాస్తు చేసుకొనవలెను.

3) కాంట్రాక్ట్ కాల వ్యవధి (11) నెలల కాల పరిమితి మాత్రమే (లేదా) ఎంపిక చేయబడిన వ్యక్తి వయస్సు (62) సంవత్సరములు చేరువరకు ఇందులో ఏది తక్కువగునో ఆ తేది వరకే కాంట్రాక్టు కొనసాగించబడును.

4) ధరఖాస్తుతో పాటుగా తమ ప్రభుత్వ సర్వీసు నుండి పదవీ విరమణ (పెన్షన్ పత్రాలు) మరియు నివాస ధృవీకరణ పత్రాల (ఆధార్ కార్డు) నకలు కాపీలను స్వీయ ధృవీకరణతో జతపరచవలెను.

కావున అర్హత, అనుభవము కలిగిన వ్యక్తులు పూర్తి వివరాలకై జిల్లా పశు వైద్య మరియు పశు సంవర్ధక శాఖాధికారి, నిజామాబాద్ గారి కార్యాలయమును సంప్రదించి, పూర్తి వివరాలతో కూడిన ధరఖాస్తు ఫారములను తేది.03.07.2017 ఉదయము 11.00 గం. లనుండి తేది.04.07.2017 సాయంత్రం 5.00 గం. లవరకు సమర్పించవలసిందిగా కోరడమైనది.

ఈ నొటిఫికేషన్ ప్రతి nizamabad.telangana.gov.in వెబ్‌సైట్లో అందుబాటులో కలదు.

జిల్లా పశు వైద్య మరియు
పశు సంవర్ధక శాఖాధికారి
నిజామాబాద్